# 2009-10 బడ్జెట్ : స్థూల ఆర్థిక కోణం

ఆర్థిక వ్యవస్థలో వృద్ధి వేగవంతం కావాలంటే మౌలిక సౌకర్యాలు, వ్యవసాయ రంగంపై అదనపు వ్యయం చేయడం ద్వారా మాత్రమే సాధ్యం. కీలక రంగాల్లో రాబోయే సంవత్సరాల్లో పెట్టుబడులు పెంచ డానికి పన్ను ప్రోత్సాహకాలు ఇవ్వడంపై ఈ బడ్జెట్ ప్రాధాన్యమి చ్చింది. 2008-09 సంవత్సరం నుంచి ఆర్థిక వృద్ధి మందగించిన నేపథ్యంలో విస్తరణ కోశ విధానంలో భాగంగా వివిధ రంగాలకు విత్త మద్దతు కొనసాగొచ్చు. దీని ఫలితంగా 2008-09లో ఉన్న ద్రవ్య లోటు జీడీపీలో 6.2 శాతం నుంచి 2009-10లో 6.8 శాతానికి చేరుకోగలదు. పెరిగిన ద్రవ్యలోటు ప్రభుత్వ రుణ పెరుగుదల ఆవశ్యకతను తెలియజేస్తుంది. 2009-10 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ. 3.98 లక్షల కోట్లు రుణాల ద్వారా సమీకరిస్తుంది. ప్రస్తుత కాలంలో బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్యత్వం (liquidity) ఎక్కువగా ఉండటం రుణ సేకరణకు ప్రభుత్వానికి ఎక్కువ వీలు కల్పి స్తుంది.

అధిక వృద్ధి వైపు ఆర్థిక వ్యవస్థ పయనించేటపుడు రాబడులు పెరిగి లోటు తగ్గుతుంది. అధిక వృద్ధి సాధించడం ఒక సవాలుగా భావించాలని ప్రభుత్వం ఆశిస్తుంది. Inclusive growth వేగవంతం చేయడంతో పాటు ప్రభుత్వ సర్వీసులు డెలివరీ మెరుగుపరచడాన్ని ప్రభుత్వం ద్వితీయ, తృతీయ ప్రాధాన్యత అంశాలుగా తీసుకొంది.

త్వరలో రైతులకు సబ్సిడీ ప్రత్యక్షంగా బదిలీ చేయాలని ప్రభుత్వ భావన. పెట్రోలియం ఉత్పత్తుల ధరలకు సంబంధించి సలహాల కోసం నిపుణుల బృందాన్ని నియమిస్తారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రభుత్వం తన ఈక్విటీని కనీసం 51 శాతం కొనసాగిస్తూ పెట్టుబడుల ఉపసంహరణలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రస్తుతం ప్రభుత్వ రంగంలో ఉన్న బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు ఇదే రంగంలో కొనసాగుతాయి.

ఈ బడ్జెట్‌లో మౌలిక సౌకర్యాల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. కీలకమైన హైవేలు, పట్టణాభివృద్ధికి బడ్జెట్‌లో కేటాయిం పులు పెరిగాయి. ఈ రంగాల్లో పెట్టుబడులకు సంబంధించిన అవరో ధాల తొలగింపునకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

## సంస్థాపరమైన సంస్కరణలు

పన్నులు, సబ్సిడీలు, వ్యయం, పెట్టుబడుల రంగాల్లో సంస్కరణలు ప్రవేశపెట్టడం ద్వారా విత్త బాధ్యత, బడ్జెట్ యాజమాన్య చట్టం (ఎఫ్.ఆర్. బి.ఎం) లక్ష్యాలు సాధించాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఎటువంటి మినహాయింపులు లేని తక్కువ రేటుతో కూడుకొన్న అభిలషణీయమైన పన్ను విధానాన్ని ప్రవేశపెట్టారు. వస్తు, సేవలపై పన్ను, (GST), ప్రత్యక్ష పన్ను కోడ్ లాంటి కొత్త అంశాలు పన్నుల వ్యవస్థ సామర్థ్యాన్ని మెరుగుపరచగలవు. చిన్న వ్యాపారస్థులపై ప్రతిపాదించిన presumptive tax వారికి వివిధ పన్నుల భారం నుంచి తోడ్పాటునందించగలదు. పెరుగుతున్న సబ్సిడీ భారాన్ని తగ్గించే దిశగా ప్రభుత్వం దృష్టి సారించింది. ఎరువులు, పెట్రోల్ ధరలకు సంబంధించి కొత్త విధానాన్ని అవలంబిస్తారు. 2009-10 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ప్రభుత్వ సబ్సిడీ లక్ష కోట్లుగా ఉండగల దని అంచనా. 2008-09 బడ్జెట్ అంచనాల ప్రకారం సబ్సిడీలో 56 శాతం పెరుగుదల ఉండొచ్చు.

ఫిబ్రవరి 2009లో ప్రతిపాదించిన తాత్కాలిక బడ్జెట్ కంటే జూలై 2009లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రణాళికా వ్యయం రూ. 40,000 కోట్లు పెరిగింది. మౌలిక సౌకర్యాలు, వ్యవసాయం, మధ్య, చిన్న తరహా సంస్థలకు వనరుల పంపిణీలో ప్రాధాన్యమిచ్చారు.

## బడ్జెట్ అంచనాలు 2009-10

- మొత్తం వ్యయం రూ. 10,20,838 కోట్లు.
- 6వ కేంద్ర 'పే కమిషన్' సిఫార్సులు, ఆహార సబ్సిడీ పెరుగుదల, అధిక వడ్డీ చెల్లింపుల కారణంగా ప్రణాళికేతర వ్యయం పెరిగింది.
- మొత్తం ప్రణాళికేతర రెవెన్యూ వ్యయంలో వడ్డీ చెల్లింపులు రూ. 2,25,511 కోట్లు. వడ్డీ చెల్లింపుల వాటా 36 శాతం.
- 2008-09లో సబ్సిడీలు రూ. 71,431 కోట్లు కాగా 2009-10లో రూ. 1,11,276 కోట్లకు పెరిగాయి.
- 2009-10 వార్షిక ప్రణాళికకు బడ్జెటరీ మద్దతు తాత్కాలిక బడ్జెట్‌తో పోల్చినపుడు రూ. 40,000 కోట్లు ఎక్కువ.
- రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్ర స్థూలదేశీయోత్పత్తిలో అదనంగా 0.5 శాతం రుణాలు సమీకరించుకోవచ్చు. తద్వారా FRBM చట్టం లక్ష్యం ప్రకారం ద్రవ్యలోటు 3.5 శాతం నుంచి 4 శాతంగా ఉండొచ్చు.
- మొత్తం పన్నుల రాబడి రూ. 6,41,079 కోట్లు.
- మొత్తం పన్నేతర రాబడి రూ. 1,40,279 కోట్లు.
- రెవెన్యూ లోటు జీడీపీలో 4.8 శాతం.
- ద్రవ్యలోటు జీడీపీలో 6.8 శాతం.

## వనరుల పంపిణీ పెరుగుదల

- కిందటి సంవత్సరం కంటే ఈ బడ్జెట్‌లో జాతీయ హైవే అభివృద్ధి కార్యక్రమానికి కేటాయించిన వనరుల పెరుగుదల 23 శాతం.
- 2008-09తో పోల్చినపుడు ఈ బడ్జెట్‌లో భారత్ నిర్మాణ్ పథకానికి 45 శాతం, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనకు 59 శాతం,

SAKSHI

రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుదీకరణ యోజనకు 27 శాతం, ఇందిరా ఆవాస్ యోజనకు 63 శాతం నిధులు పెంచారు.

- ప్రధానమంత్రి ఆదర్శ గ్రామయోజన అనే కొత్త పథకాన్ని ఈ సంవత్సరం ప్రారంభించారు. మొత్తం జనాభాలో 50 శాతానికి పైగా షెడ్యూల్డ్ కులాల జనాభా ఉన్న 1000 గ్రామాలను ఈ పథకం ద్వారా అభివృద్ధి చేస్తారు.
- అనేక రాష్ట్రాల్లో పట్టణ మౌలిక సౌకర్యాల అభివృద్ధి కోసం జవహర్ లాల్ నెహ్రూ జాతీయ పట్టణ రెన్యువల్ మిషన్‌కు నిధులు 87 శాతం పెంచారు.
- విద్యుత్ డిమాండ్, సప్లయ్‌లోని దూరాన్ని తగ్గించడానికి Accelerated Power Deve-lopment and Reform Programmeకు వనరులు 160 శాతం పెంచారు.
- 2008-09 సంవత్సరంలో 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ' కార్యక్రమం ద్వారా 44.7 మిలియన్ పేద కుటుంబాలకు ఉపాధి కల్పించారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమానికి వనరులు 144 శాతం పెంచారు.
- వ్యవసాయ రంగంలో పరిపోషిత వికాసాభివృద్ధి సాధించే దిశగా వ్యవసాయ పరపతి లక్ష్యం 2009-10లో రూ. 3,25,000 కోట్లుగా నిర్ణయించారు.
- 'గ్రామీణ మౌలిక సౌకర్యాల అభివృద్ధి నిధి' ద్వారా చిన్న, మధ్యతరహా సంస్థలకు పరపతి వేగవంతం చేయడానికి రూ. 4000 కోట్ల ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి ఈ మొత్తాన్ని చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్‌కు కేటాయించారు.
- బలహీన వర్గాల వారిలో సాధికారత పెంపొందించడానికి 'స్వర్ణ జయంతి గ్రామ స్వరాజ్‌గార్ యోజన'ను National Rural Liveli-hood Missionగా పునర్ వ్యవస్థీకరించారు. మూలధన సబ్సిడీతో పాటు లక్ష రూపాయల వరకు పేద కుటుంబాలకు వడ్డీ సబ్సిడీ ఇస్తారు.
- మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వశాఖకు ప్రణాళికా వ్యయం రూ. 1740 కోట్లుగా నిర్ణయించారు.

## పర్యావరణం

వాతావరణ మార్పునకు సంబంధించి జాతీయ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 8 జాతీయ మిషన్‌లు ప్రారంభించారు. 'నేషనల్ రివర్ అండ్ లేక్ కన్సర్వేషన్ ప్రణాళికు బడ్జెట్‌లో రూ. 562 కోట్లు కేటాయించారు.

డెహ్రాడూన్‌లోఉన్న Indian Council of Forestry Research and Educationకు onetime గ్రాంట్‌గా రూ.100 కోట్లు, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెరో రూ. 15 కోట్లు కేటాయించారు.

### పట్టిక 1

**పన్ను వసూళ్లు** (రూ.లు కోట్లలో)

| | 2007-08 | 2008-09 సవరించిన అంచనా | 2009-10 బడ్జెట్ అంచనా |
|---|---|---|---|
| స్థూలపన్ను రాబడి | 5,93,148 | 6,27,949 | 6,41,079 |
| కస్టమ్స్ సుంకం | 1,04,119 | 1,08,000 | 98,000 |
| ఎక్సైజ్ పన్ను | 1,23,611 | 1,08,359 | 1,06,477 |
| కార్పొరేట్ పన్ను | 1,92,911 | 2,22,000 | 2,56,725 |
| వ్యక్తిగత పన్ను | 1,02,644 | 1,22,600 | 1,12,850 |

**ఆధారం:** బడ్జెట్ డాక్యుమెంట్

### పట్టిక 2

**ప్రతిపాదిత వ్యయం: జులై బడ్జెట్, తాత్కాలిక బడ్జెట్** (రూ.లు కోట్లలో)

| | 2009-10 బడ్జెట్ అంచనా (ఫిబ్రవరి 2009) | 2009-10 బడ్జెట్ అంచనా (జులై 2009) | పెరుగుదల |
|---|---|---|---|
| ప్రణాళికేతర వ్యయం | 6,68,082 | 6,95,689 | 27,607 |
| ప్రణాళికా వ్యయం | 2,85,149 | 3,25,149 | 40,000 |
| మొత్తం వ్యయం | 9,53,231 | 10,20,838 | 67,607 |

### పట్టిక 3

**ముఖ్య సామాజిక అభివృద్ధి పథకాలు - బడ్జెట్‌లో వనరుల పంపిణీ** (రూ.లు కోట్లలో)

| | పథకం | 2008-09 | 2009-10 |
|---|---|---|---|
| 1. | జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం | 16,000 | 39,100 |
| 2. | Integrated Child Development | 6,300 | 6,705 |
| 3. | జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ రెన్యువల్ మిషన్ | 6,866 | 12,887 |
| 4. | భారత్ నిర్మాణ్ | 31,280 | 45,356 |
| 5. | చిన్న నీటిపారుదలకు (కేంద్ర స్పాన్సర్డ్ పథకం) | 500 | 430 |
| 6. | గ్రామీణ విద్యుదీకరణ | 5500 | 7,000 |
| 7. | గ్రామీణ హౌసింగ్ | 5399 | 8,800 |
| 8. | ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన | 7547 | 12,000 |
| 9. | Accelerated Irrigation Benefit Programme | 20000 | 35,000 |
| 10. | రాజీవ్‌గాంధీ గ్రామీణ తాగునీటి మిషన్ | 7,300 | NA |
| 11. | గ్రామీణ పారిశుద్ధ్య పథకం | 1,200 | 1,200 |
| 12. | జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ | 12,050 | 13,930 |
| 13. | వ్యవసాయ పరపతికి వడ్డీ రాయితీ కింద | 1,600 | 2,011 |
| 14. | తాగునీటి సప్లయ్ | 8,500 | 9,200 |
| 15. | వాటర్‌షెడ్ యాజమాన్య కార్యక్రమం | NA | 1,911 |
| 16. | గ్రామీణ మౌలిక సౌకర్యాల అభివృద్ధి నిధి | 14,000 | 10,000 |
| 17. | జాతీయ భూ రికార్డుల ఆధునికీకరణ కార్యక్రమం | NA | 400 |
| 18. | National Rural Livelihood Mission | 2113 | 2,350 |
| 19. | నేషనల్ హార్టికల్చర్ మిషన్ | 1100 | 1,100 |
| 20. | జాతీయ ఆహార భద్రతా మిషన్ | 780 | 1,200 |
| 21. | జాతీయ వ్యవసాయ ఇన్సూరెన్స్ పథకం | 644 | 644 |
| 22. | ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన | - | 100 |
| 23. | Skill Development Mission | 1750 | NA |
| 24. | పాలిటెక్నిక్ అప్‌గ్రేడేషన్ | NA | 495 |
| 25. | సర్వశిక్షా అభియాన్ | 13,100 | 13100 |
| 26. | మధ్యాహ్న భోజన పథకం | 8,000 | 8000 |

**ఆధారం:** బడ్జెట్ డాక్యుమెంట్